రెండు వందలు బ్యాంకిలో వేసి తను దాచుకున్న సొమ్ము మూడు వేలు చేయాలనుకున్నాడు.

కానీ తను అనుకున్నది ఇలా తారుమారైంది.

'ఛీ.... ఛీ.... ఏది శాశ్వతం' అనుకున్నాడు విరాగిలా తల తేలిగ్గా పక్కకి వంకించి.

"ఆలస్యంగా వెళుతున్నావేం?" పండ్ల బుట్ట, మల్లెపూల పొట్లంతో కో-క్లార్క్ బోసుపలుకరించాడు.

తేలిగ్గా నవ్వాలనుకోకుండానే చిరునవ్వుతో అడిగాడు "ఓ పాతికుంటే ఇవ్వు. రేపిస్తాను" ఈరోజు జీతం తీసుకోలేదు కామోసు అనుకొని పాతికిచ్చి వెళ్ళిపోయాడు బోసు.

శంకర్రావులో కొత్త హుషారు వచ్చింది. డబ్బు పోయిందన్న విచారం పోయి విరాగం పట్టుకుంది.

ఆ పాతిక తీసుకొని స్వీట్‌స్టాల్‌లోకి వెళ్ళాడు. తను తృప్తిగా కావల్సినవి తినేసి, ఇంటికి నాలుగు రకాల స్వీట్లు పొట్లం కట్టించుకొని పది రూపాయల నోటిచ్చాడు.

పూలు, పండ్లు మరో నాల్గు రూపాయలకు కొనుక్కొని ఇంటికి చేరాడు.

ఇంట్లో భార్యా పిల్లల కళ్ళలో వెలిగే దీపాలతో ఆ రాత్రి దీపావళి చేసుకున్నాడు శంకర్రావు.

మరునాడు ఉదయాన్నే లేచి బ్యాంకికి వెళ్ళి వెయ్యి రూపాయలు డ్రా చేశాడు. ఆఫీసుకు వెళ్ళి శలవు పెటి భార్యకు కంచి పట్టు చీర, పిల్లకు పట్టులంగాలు. పిల్లవాడికి బూట్లు మేజోళ్ళు కొనుక్కొని హుషారుగా ఇంటికి చేరాడు. అతనిలో ఏ కోశానా డబ్బు పోయిందన్న బాధగానీ, బ్యాంకు లోంచి డబ్బుతీసి ఖర్చుపెడుతున్నానన్న దిగులుగానీ లేదు. సరికొత్త సంతృప్తి హుందాగా కన్పిస్తున్నది అతనిలో.

ఒక వారం గడచింది.

డ్రాయరుమీది పాత డిపోజిట్లు. ఫైల్సు పేరుకుపోయుంటే ఒద్దికగా సర్దుకుంటున్నాడు ఆరోజు శంకర్రావ్.

రెండు పాత ఫైలు కట్టల మధ్య నోట్ల కట్ట కనిపించింది. ఆశ్చర్యంగా తీసి లెక్కపెట్టాడు. సరిగ్గా ఐదు వందల పాతిక.

"అమ్మయ్య! బ్యాంకిలో వెయ్యాలి" అనుకున్నాడు. బ్యాంక్ నుంచి వెయ్యి రూపాయలు తీసి ఖర్చు పెట్టేసినట్టు గుర్తొచ్చి ఈ సంతోషంకంటే ఆ విచారం యెక్కువగా పట్టుకుంది.

## అలవాటు



ఆరతీమూర్తి, ఉషాకిరణ్

సాయంత్రం ఆఫీసు వదలగానే బస్టాప్‌కొచ్చి నుంచున్నాను.

అరగంట గడిచినా బస్సు వస్తున్న జాడేమీలేదు. ఇంతలో సీతాపతి అటుగా వచ్చాడు. నన్ను చూసి కూడా చూడనట్లు నటించి దూరంగా వెళ్ళి నుంచున్నాడు.

అతనుండేది మా వీధిలోనే. మనిషి దగ్గర చేతివాటం వుందని చెప్పుకొంటారు. అదే అతని వృత్తి అట. జేబులు కొట్టడంలో అతని నేర్పుని గురించి మా వీధిలో చిన్నాపెద్దా రకరకాలుగా చెప్పుకుంటారు. అతన్ని గురించి ఆలోచిస్తుండగానే బస్ వచ్చింది. ప్రాణం లేచి వచ్చినట్లయింది. బస్ ఎక్కి లోపల కూర్చొన్నాను.

సీతాపతి నా ముందు సీట్లో బైఠాయించాడు. బస్ బయలు దేరింది. తరువాత స్టాపులోజనం బిలబిలమంటూ ఎక్కేరు. సీతాపతి చేతికి అందుబాటులో ఓ సన్నని వ్యక్తి నిల్చొన్నాడు అతని లాల్చీ జేబులో నుండి బరువైన పర్సు బయటకు తొంగి చూసోంది.

సీతాపతి దీక్షగా లాల్చీ జేబువైపే చూస్తున్నాడు. ఆ సన్నటి వ్యక్తి చేయి జేబుమీదేవుంది. ఆ పరిస్థితుల్లో జేబుకొట్టడం కష్టమే! సీతాపతి నేర్పరితనం ఏమిటో చూడా లనిపించింది. అటే చూస్తూ కూర్చున్నాను.

సీతాపతి జేబులోనుండి ఓ రూపాయి తీసి లాల్చీ అతని కాళ్ళదగ్గర పడేశాడు. అతను దాన్ని చూడలేదు.


'మాస్టారూ. రూపాయినోటు మీదేనా?' అన్నాడు. సీతాపతి.

"థ్యాంక్స్"- అంటూ అతను వంగి రూపాయినోటు అందుకోబోయేడు. లాల్చీ జేబు మీదినుండి అతను చెయ్యితీసిన మరుక్షణం సీతాపతి చెయ్యి చురుగ్గా పని చేసింది.

ఇంతలో నేను దిగవల్సిన స్టాపు రావడంతో దిగిపోయాను. సీతాపతి నాకంటే ముందే దిగేడు. నేను బస్ దిగగానే అతనివైపు చూశాను. అతని ముఖం వాడిపోయి వుంది.

నన్ను చూస్తూనే "మాస్టారూ ఒక రూపాయుంటే యిస్తారా?" అనడిగేడు. నాకు మండుకొచ్చింది.


"ఏం యివ్వకపోతే జేబు కొడ్తావా?"- అన్నాను కసిగా.



## గాథావళి :

# ఉపాయం

మునిసిపాలిటీవాళ్ళు నగరం మధ్యలో అందమయిన పార్కు ఒకటి ఏర్పాటు చేశారు. పార్కుదగ్గర జనం బాగా గుమిగూడడంతో ఆ స్థలం యాక్సిడెంట్లకు సెంటరయింది.



వెంటనే మునిసిపాలిటీవాళ్ళు ఓ ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి దానిపై బాగా విచారణ జరిపారు.

"పార్కు తీసేసి అక్కడ దుకాణాలు పెట్టించితే సరిపోతుంది" అని ఒకరన్నారు.

"పార్కుకు వెళ్ళే జనాన్ని అదుపులో పెడితేసరి." అని మరొకరన్నారు.

"ఇంతెందుకు, పార్కుకు వెళ్ళే వాళ్ళమీద టేక్సువేస్తే సమస్య దానంతటదే పరిష్కారమవుతుంది" అనిఇంకొకరన్నారు.

చివరకు మునిసిపాల్టీవాళ్ళు తీసుకున్న నిర్ణయం తిరుగులేనిదనే చెప్పాలి. ఆ మర్నాడు పార్కులో పెర్మనెంట్ బోర్డు స్థాపించారు. దానిమీద యిలా వ్రాసిఉంది! ఈ రోజునుంచి యిక్కడ ప్రతిదినం సాయంత్రం ఎవరో ఒక మంత్రిగారు ఉపన్యాసం యిస్తుంటారు. అందరినీ సభకు హాజరు కాగోరుచున్నాము.

ఆ తరువాత, అక్కడ జనం చేరడంగానీ, యాక్సిడెంట్లు జరగడంగానీ లేదని ప్రజలు చెప్పుకుంటున్నారు.

మూలం : రామనారాయణ్ ఉపాధ్యాయ్

అనువాదం : కాలిపు కూర్మావతారం


"అదేమిటి మాస్టారూ...." అన్నాడతను.

"యిందాక నువ్వు లాల్చీ జేబులోనుండి పర్సు కొట్టేయడం చూడలేదనుకొన్నావా?" అన్నాను.

"ఏం చెయ్యనండీ. నాకింకోపని రాదు. నాకు వూహ వచ్చినప్పటినుండి నేను చేస్తున్నపని అదే. మావితే భుక్తి గడవని పరిస్థితి. యిందాక ఆ పర్సుకోసం జేబులో వున్న రూపాయికూడా పోగొట్టుకొన్నాను. ఆ పర్సులో ఏమీలేవు చిత్తు కాగితాలు తప్పించి. ఈపూట కాసిని టీ నీళ్ళకు కూడ డబ్బుల్లేవు. ఒక్క రూపాయుంటే యివ్వండి సార్ .... పోనీ అప్పుగా."— అన్నాడు దీనంగా.

జేబులోనుండి పర్సు తీసి రూపాయి అతనికిచ్చాను. కారణం అతని మాటల్లో నాకు సిన్సియారిటీ కన్పించడమే. అతను సంతోషంగా వెళ్ళిపోయాడు.

ఇంటికి వెళ్ళాక చూసుకొంటే నా జేబులోని పర్సు కన్పించలేదు. నాకు తెల్సు ఏం జరిగిందో! వెంటనే వేమన శతకంలోని పద్యం గుర్తుకొచ్చింది. ❁




కాళ్ళకున్న పాత చెప్పుల్ని యీడ్చుకుంటూ తిరిగి తిరిగి ఓ మాంచి కొత్త చెప్పుల్జత కొన్నాడు అప్పలసామి గూడెం సంతకెళ్ళి వస్తూ.

కొత్త జతను కాళ్ళకు, పాతవాటిని కొత్త పెట్టెకు మార్చి ఊరివైపు బయల్దేరాడు అడుగులో అడుగు వేసుకొంటూ.

ఒక ఫర్లాంగు దూరం నడిచేసరికి ఒంటెద్దు బండి వరదయ్య కలిసి, "ఏంటి సామీ, యాసగ నడుత్తున్నారు?" అంటూ పరామర్శించాడు.

"ఏంలేదు వరదయ్యా, కొత్త చెప్పుల్జత కొన్నా సంతలో. కొత్త మూలాన కరుస్తున్నాయి" సందర్భాన్ని వివరించాడు అప్పలసామి.

"అవ్ సామీ! నే కానుకోలేదింతదాకా. బాగున్నయ్. ఇయ్యాల్టికి నా బండిలో కూకోండి. ఎలాగూ వంతెన మీంచి పోతకనక వంతెన కాడ మిమ్మల్ని దిగబెడ్త" అప్పలసామిని బండిలోకి ఆహ్వానించాడు.

"హమ్మయ్య!" అనుకుంటూ బండెక్కి చెప్పుల్జతని పక్కగా తడికెబద్దకు తగిలించి బండి గూడుకి జారబడ్డాడు అప్పలసామి

'మొన్న సోమినాయుడు కొన్న పదే న్రూపాయల చెప్పుల కంటే నా చెప్పులే బాగున్నయ్! అడిగినోళ్ళకు యిరవై అన్చెప్పాల'అని ఆలోచిస్తున్న అప్పలసామికి చిన్నగా కునుకు పట్టింది.

"వంతె నొచ్చేసింది దిగండి సామే" అన్న వరదయ్య కేకకు వులిక్కిపడి లేచిన అప్పల్సామికి బండిదిగి చెప్పుల్తీయబోయాడు. బద్దకు ఒక్క చెప్పేవుంది. రెండో దానికోసం గడ్డిపై వేసిన గోనెపట్టా తొలగించికూడా చూశాడు. ప్చ్! కనబడితేగా-చుట్టూ కలజూసేడు. వచ్చిన రోడ్డువైపు చూపుని చాలాదూరం సారించి చూశాడు. ఏమీ కనబళ్ళేదు. "ఒకవేళ తను కునుకు తీస్తున్నపుడు బండి కుదుపులకు జారిపడిందేమో" అనుకున్నాడు.

ఒక్కక్షణం అప్పలసామికి ఏం తోచలేదు. ఎడమకాలి కొత్తచెప్పు తన వైపు జాలిగా చూస్తూ, కనబడేటప్పటికి ఒళ్ళు మండింది. "ఒక్క చెప్పేం చేసుకోవాలి? ఇంటికి తీసుకెళ్తే అందరూ నవ్వుతారు. అవమానం!" అనుకుంటూ కసిగా మిగిలిన కొత్త చెప్పును వంతెన కిందుగా పోతున్న కాలవలోకి విసిరేశాడు.

ఇంతలో వంతెన పక్క ఓటేల్లో టీ